


# నవభూమి వరంగల్

అనుబంధం

02 మార్చి ,2025 ఆదివారం పేజిలు:4

www.epaper.navabhoomi.in


### దివ్యాంగులకు యూడిఐడి నంబర్‌ను

# కేటాయించాలి

- 01 నుంచి సదరం సర్టిఫికెట్ విధానానికి స్వస్తి
- నూతనంగా యూడిఐడి కార్డుల జారీ
- సౌర విద్యుత్ ప్లాంట్ల డిపిఆర్లను తయారు చేయాలి
- సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్



**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 1** ప్రతి దివ్యాంగులకు యూడిఐడి నంబర్ ను కేటాయించాలని సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన అన్నారు.శనివారం,హైదరాబాదు నుంచి సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ సదరం సర్టిఫికెట్ల నుంచి యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ, సౌర విద్యుత్ ప్లాంట్లపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ (దృశ్య మాధ్యమం) ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈనేపథ్యంలో జనగామ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఈదృశ్య మాధ్యమ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సెర్ప్ సీఈఓ మాట్లాడుతూ, దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ బదులు యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ చేయాల్సి ఉంటుందని, సదరం సర్టిఫికెట్ నుంచి ఈ కార్డు జారీకి బదిలీ చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గ దర్శకాలను పాటించాలన్నారు.దివ్యాంగులకు వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతంతో కూడిన సదరం సర్టిఫికెట్ను యూడిఐడి పోర్టల్లో నమోదు చేయాలని, దివ్యాంగులకు సంబంధించి ఇతరవివరాలు సంపూర్ణంగా నమోదు చేయాలన్నారు. దివ్యాంగులకు యూడిఐడి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా ఇంటి చిరునామాకు అందు తుందని సీఈఓ తెలిపారు. అంధులకు విజన్, కుష్టు వ్యాధి గ్రస్థులు, వినికిడి సమస్య గలవారు, అంగవైకల్యం గలవారు, మానసిక వైకల్యం గల వారికి వైకల్య శాతాన్ని పరిశీలించి యూడిఐడి కార్డులు జారీచేయాల్సిఉంటుందన్నారు.నూతనంగా యూడిఐడి కార్డుల కోసం మీ-సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ద్వారా యూడిఐడి కేటాయించడం జరుగుతుందని తెలిపారు. 28 ఫిబ్రవరి 2025 వరకు జారీ చేసిన సదరం సర్టిఫికెట్లతో పెన్షన్, ఇతర సదుపాయాలను తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగులు పొంద వచ్చని, ఇతర రాష్ట్రాల్లో ఏదైనా సౌకర్యం పొందాలంటే దివ్యాంగులకు యూడిఐడి కార్డు తప్పనిసరన్నారు. మార్చ్ ఒకటి నుంచి దివ్యాంగులకు యూడిఐడి జారీ చేయడం జరుగుతుందని, వీటి ద్వారానే పెన్షన్, ఇతర సౌకర్యాలు పొందాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లాలో ఉన్న మీసేవా కేంద్రాల నిర్వాహకులు పంచాయతీ కార్యదర్శులు,విఓఏలు,సీసీలు,ఎంపీడీవోలు ఏడిఎంలకు యూడిఐడి దరఖాస్తుల నమోదుపై శిక్షణ అందించాలన్నారు. ఆసుపత్రిలో యూడిఐడీ నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని,క్యాంపు నిర్వహణలో దివ్యాంగులకు కుర్చీలు, తాగునీరు, తదితర మౌలిక వసతులను కల్పించాలన్నారు.జిల్లాఆసుపత్రి సూపరింటెండెంట్తో సమన్వయం చేస్తూ ప్రస్తుతం అందు బాటులో ఉన్న వసతులను పరిశీలించి, నూతనంగా కావాల్సిన సదుపాయాలపై ప్రతిపాదనలు అందజేయాలని సీఈఓ కలెక్టర్లకు సూచించారు. నూతనంగా యూడిఐడి కార్డుకోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రిలో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూడిఐడి కార్డు కేటాయించాలన్నారు.ప్రధానమంత్రి కుసుం పథకం కింద సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు జిల్లాల్లో స్థలాలను గుర్తించడం జరిగిందని,అక్కడ విద్యుత్ ప్లా%శీ%ట్లు ఏర్పాటు చేసే విధంగా డీపీఆర్లను తయారు చేయాలని సూచించారు. ఈవీడియో సమావేశంలో డిఆర్డిఓ వసంత, డిడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

### మాదిగల వర్గీకరణ పట్ల నిర్లక్ష్యం చేస్తున్న

# రాజకీయ పార్టీలు

- మండల కేంద్రంలో మాదిగ అమరవీరులకు ఘన నివాళులు
- కాటారం మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి మాదిగ



**కాటారం మార్చి 1 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో మూడు దశాబ్దాల మాదిగ లలో ఉండ బడే 59 ఉప కులాల ఏబిసిడి ల వర్గీకరణ ఉద్యమ పోరాటంలో రాజకీయ పార్టీలు మాదిగల పట్ల ఏబిసిడి ల వర్గీకరణ పట్ల చేస్తున్న అలసత్వం నిర్లక్ష్యం కారణంగా గాంధీ భవన్ ముట్టడి కార్యక్రమంలో ప్రాణత్యాగాలు చేశారని,వర్గీకరణ విషయంలో ఈ ప్రభుత్వాలు జరగనియ్యవని మనస్సు బరువెక్కి మా ప్రాణాలు బలి పెడితే తప్ప ప్రభుత్వాలు వర్గీకరణ చేస్తాయని భావించిన మరికొందరు సోదరులు పెట్రోలు పోసుకొని ఆత్మ హత్యలు చేసుకోవడం జరిగినది.వారి ప్రాణ త్యాగాలే ఆగస్టు 1 న వచ్చినటువంటి వర్గీకరణ తీర్పు అని మేము భావిస్తున్నామని చంద్రమౌళి మాదిగ అన్నారు.అంతే కాకుండా వారి ప్రాణ త్యాగాలను వృధా పోనీయ మని వర్గీకరణ కాకుండా మాదిగలకు మాదిగ ఉప కులాలకు న్యాయం జరిగేంత వరకు పోరాటాలు కొన సాగిస్తామని వారి ఆత్మల సాక్షిగా మాట ఇస్తున్నామని మంతెన చిరంజీవి మాదిగ తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి మంతెన శ్రీధర్,సీనియర్ నాయకులు కనుకుట్ల రవి,కాటారం మండల ఉపాధ్యక్షులు మంతెన శ్రావణ్ బొడ్డు సునీల్, కొలుగూరి దేవేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు,మాదిగనాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ఎన్డీపీఎస్ చట్టంపై విద్యార్థులకు పోలీసుల అవగాహన,సూచనలు

2




## లింగ సమానత్వం సాధించినప్పుడే మెరుగైన సమాజం


2

## జడ్పిహెచ్ఎస్ కమలాపురంలో స్వయం పరిపాలన దినోత్సవం



**మంగపేట,మార్చి01(నవభూమి):** కమలాపురం ఉన్నత పాఠశాల లో స్వయం పరిపాలన దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమం లో ముఖ్యమంత్రి గా అంతటి పవన్, ఎంపీ గా జె.ప్రశాంతి, ఏమ్మెల్యేగా మల్లికార్జున్, కలెక్టర్ గా రామ్ చరణ్, అడిషనల్ కలెక్టర్ గా అక్షిత, అర్డిడిగా చందన, మరియు శివ, డిఈ ఓ గా టి .చందు, డిప్యూటి ఈ ఓ గా నిమ్మల రాకేష్, ఏమార్వోగా అన్విత,హెచ్ఎం గా మోహన్ రాజ్, ఎంఈఓ గా వజీనపల్లి అక్షయ, ఏపిపిసి చైర్మన్ గా రేణు అక్షయ వారి పాత్రలు పోషించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు మాట్లాడుతూ స్వయం పరిపాలన దినోత్సవం మంచి అనుభూతి ని మిగిల్చింది అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎం గడ్డి శ్రీనివాస్, ఇంచార్జి హెచ్ఎం ప్రసాద్ ఉపాధ్యాయులు నర్సింహా రావు,నాగలక్ష్మి, నాగమ్మ, బూలక్ష్మి, రమేష్ పాల్గొన్నారు.

## మల్లూరు హేమాచల క్షేత్రంలో పెరిగిన భక్తుల రద్దీ



**మంగపేట, మార్చి 01(నవభూమి):**మల్లూరు హేమాచల క్షేత్రంలో శనివారం కావడం తో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ రోజు శనివారం సెలవు దినం కావడంతో భక్తుల రద్దీ పెరిగింది.తెలంగాణ జిల్లాలో ,ఆంధ్రప్రదేశ్ తో పాటు ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.ఆలయ అధికారులు రద్ది దృష్టిలో పెట్టుకొని జాగ్రత్తలు పాటిస్తూ పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

## మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**మంగపేట,మార్చి01(నవభూమి):** ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రం లో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుగ్గిళ్ల సురేష్ మాదిగ ఆధ్వర్యంలో మాదిగల అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మాదిగల అమరవీరుల చిత్ర పటలకు పూల మాలలు తో స్మరించడం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ మాదిగ అమర వీరులారా జాతి త్యాగ ధనులారా మీ త్యాగాలను జాతి ఎన్నటికీ మరువదు మీ పోరాట స్ఫూర్తిని ఎన్నటికీ విడువదు.మీరు చిందించిన నెత్తుటి చుక్కల సాక్షిగా ఎస్సి వర్గీకరణను సాధించాం.. అది సంపూర్ణంగా ఉండేలా జాతి కోసం, సమాజ హితం కోసం మాన్యులు మందకృష్ణ మాదిగ సారథ్యంలో మీ యాదిలో ఆశయాల దారిలో శ్రమిస్తాం అని అన్నారు.భవిష్యత్తు తరాలకు మీ త్యాగాలను చరిత్రగా అందిస్తాం అని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుగ్గిళ్ల సురేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వెంపెల్లి సమ్మయ్య మాదిగ పరికి శ్రీను మాదిగ, వెంపెల్లి వీరాస్వామి మాదిగ, లంజపెల్లి రవి మాదిగ, నైనారపు కేశవులు మాదిగ, గాజుల రాజు మాదిగ పాల్గొన్నారు.



### ఎన్‌డీపీఎస్ చట్టంపై విద్యార్థులకు

# పోలీసుల అవగాహన,సూచనలు

**మహబూబాబాద్ టౌన్ మార్చి1, నవభూమి:** మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు, మహబూబాబాద్ గవర్నమెంట్ నర్సింగ్ కాలేజ్ ఆధ్వర్యంలో నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రాఫిక్ సబ్‌స్టెన్సెస్ (ఎన్‌డీపీఎస్) చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఉమెన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ హెచ్. ఆనందం, షీ టీం సిబ్బంది హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్ఐ హెచ్. ఆనందం విద్యార్థులకు ఎన్‌డీపీఎస్ చట్టం (1985) ముఖ్యాంశాలను వివరించారు. 1986 నుంచి అమలులో ఉన్న ఈ చట్టం ప్రకారం, గంజాయి, కొకైన్, హెరాయిన్, మార్ఫిన్, ఎల్ఎస్‌డి వంటి నిషేధిత మాదకద్రవ్యాల ఉత్పత్తి, విక్రయం, కొనుగోలు, రవాణా, ఎగుమతి, దిగుమతి, ప్రేరేపించడం, కుట్ర చేయడం నేరంగా పరిగణిస్తారు.ఈ కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు తమ నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాల్సి ఉంటుంది. ఒకసారి ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు అయితే, బెయిల్ పొందడం చాలా క్లిష్టం. నిందితులకు 10 నుంచి 20 సంవత్సరాల జైలు శిక్ష, భారీ జరిమానా విధించే అవకాశం ఉంటుంది. అంతేగాక, కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నిధాన్ పోర్టల్‌లో నిందితుల పేర్లు నమోదు అవుతాయి, తద్వారా పాస్‌పోర్ట్ పొందే అవకాశం కోల్పోతారు.విద్యార్థులు, యువత డ్రగ్స్ బారిన పడితే వారి భవిష్యత్తు ఆవిరైపోతుందని హెచ్చరిస్తూ, విద్యపై దృష్టి సారించాలని సూచించారు. ఎవరైనా మాదకద్రవ్యాల వినియోగం, రవాణా, ఉత్పత్తి, ప్రేరేపణకు పాల్పడితే, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ లీలాదేవి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్ నాయక్, అధ్యాపక బృందం, విద్యార్థులు, షీ టీం సిబ్బంది అరుణ, పార్వతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.







## లింగ సమానత్వం సాధించినప్పుడే మెరుగైన సమాజం

### కాయూ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ అనితా రెడ్డి

**హన్మకొండ మార్చి 1 నవభూమి ప్రతినిధి:** సుబేదారి మహిళా కళాశాలలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం మహిళా కళాశాలలో మార్చి 8వ తేదీన జరగవలసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కన్నుల పండగ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ కాకతీయ యూనివర్సిటీ మరియు సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు మెంబర్ డాక్టర్ అనితా రెడ్డి విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళా సాధికారత అంటే మహిళలు తమ ఆలోచనల్ని ఆచరణలో పెట్టగలగడం అని, లింగ సమానత్వం సాధించినప్పుడే మెరుగైన సమాజం ఆవిష్కరించబడుతుందని, మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, వ్యక్తిగతంగా సాధించలేనిదంటూ ఏదీ లేదని విద్యార్థినీలను చైతన్య పరిచారు. మహిళా కళాశాలకి వసతిగృహము, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి మధు శ్రీ మాట్లాడుతూ మహిళా సాధికారత అంటే ఒక మహిళా తన జీవితంలో ఎంచుకున్న రంగంలో, చదువులో కానీ కుటుంబంలో గానీ క్రియాశీలక అంశాల్లో తనంతట తాను నిర్ణయం తీసుకోగల స్థాయికి ఎదగడం అని, సాధికారత సాధించడానికి విద్య, సానుకూల దృక్పథం మరియు ఆత్మవిశ్వాసం కలిగి ఉండాలి అన్నారు. మల్టీ టాస్కింగ్ చేస్తూ జీవితంలో అనేక రకాల అడ్డంకులను ఎదుర్కొంటూ ముందుకు సాగుతున్న మహిళలకి అభినందనలు అని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ అనిత రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ మహిళా అధ్యాపకులను, బోధనేతర మహిళా ఉద్యోగినీలను సన్మానించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో నిర్వహించిన సాంస్కృతిక వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థినీలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ కే. భాగ్యలక్ష్మి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కే.కవిత, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఇంచార్జ్ డాక్టర్ ఏ. రవీందర్, డాక్టర్ రాజేందర్, డాక్టర్ వి. నాగరాజు డాక్టర్ జి. కవిత డాక్టర్ గుగులోత్ కవిత, డాక్టర్ రామ్మోహన్, అన్నపూర్ణ, డాక్టర్ ప్రీతి, ఆర్ రాజేంద్రప్రసాద్, రజిని కుమార్, డాక్టర్ సురేష్, డాక్టర్ సుజాత, డాక్టర్ సంధ్య, డాక్టర్ వి కుమారస్వామి, బోధ నేతర సిబ్బంది, కళాశాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనడం గమనార్హం.





# అగ్నిమాపక యంత్రాలపై ప్రతిఒక్క సిబ్బంది అవగాహన పొందాలి

## సిబ్బందిని ఆదేశించిన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్



**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్1** అగ్నిమాపక యాత్రాలపై ప్రతి ఒక్క సిబ్బంది అవగాహన పొందాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పిదకేష్ కుమార్ తెలిపారు.శనివారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో అగ్నిమాపక( ఫైర్ ) యంత్రాల వినియోగంపై కలెక్టర్ కార్యాలయ సిబ్బందికి శిక్షకులతో అదనపు కలెక్టర్ శిక్షణ ఇప్పించారు.ఈసందర్భంగా అదనపు కలెక్టర్(స్థానికసంస్థలు) మాట్లాడుతూ,.అగ్నిప్రమాదాలను ఎదుర్కొనేందుకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.అగ్నిమాపక యంత్రాలపై పూర్తి స్థాయిలో అవగాహన పొందాలని, వాటి పనితీరును తెలుసు కోవాలన్నారు. ఈశిక్షణ కార్యక్రమంలో కలెక్టరేట్ పర్యవేక్షకులు ఏ.కె.మన్సూరి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే జీవితం మంచి స్థాయిలో స్థిరపడుతుంది

## కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య




**కాటారం,మార్చి 1 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల కేంద్రంలోని ఎంజేపీటీ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల లో అనువల్ డే సెలెబ్రేషన్స్ శనివారం రోజున ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి గా కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య పాల్గొని విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడుతూ అందురు కస్టపడి జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడి తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని అన్నారు.మంచి జీవితం కోసం కలలు కనాలని, వాటి కోసం శ్రమించాలని పదో తరగతి విద్యార్థుల కు సూచన చేసారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ తెడ్ల గట్టయ్య,ఆదర్శ నగర్ కాలనీ కన్వీనర్ ఆత్మకూరి కుమార్ యాదవ్,బీరెల్లి మహేష్, సుదర్శన్,కడారి తేజ,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుండే హనుమాన్ దీక్షలు ప్రారంభం



**కాటారం,మార్చి 1 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం చిదినపల్లి గ్రామ పంచాయతీ లోని బొప్పారం గ్రామంలో గల శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాలయంలో తేది.03/03/2025 సోమవారం నుండి హనుమాన్ మండల దీక్షలు (41 రోజులు),అలాగే అర్ధ మండల దీక్షలు తేది.20/03/2025 గురువారం నుండి (21 రోజులు),11 రోజుల దీక్ష వేసే స్వాములు తేది.02/04/2025 బుధవారం నుండి మాలలు ధరించ వచ్చునని ఆలయ పూజారి సముద్రాల రామాచార్యులు తెలిపాడు. తేది.12/04/2025 శనివారం రోజున హనుమాన్ జయంతి ఉంది కనుక హనుమాన్ మాల ధరించే స్వాములు పైన తెలిపిన తేదీలలో హనుమాన్ మాలలు ధరించాలని తెలియజేశాడు.మాలలు ధరించే స్వాములు బొప్పారం లోని శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాలయం ప్రధాన పూజారి సెల్.నెంబర్ 9177518195 లో సంప్రదించగలరు అని ఒక ప్రకటనలో తెలియ జేసాడు.

## దివ్యాంగులకు యూనిక్ డిసేబులిటీ

# ఐడి (యూడిఐడి) కార్డుల జారీ







**మహబూబాబాద్ టౌన్ మార్చి 01, నవభూమి:** దివ్యాంగులకు యూనిక్ డిసేబులిటీ ఐడి (యూ.డి.ఐ.డి) కార్డుల జారీపై పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి దివ్య కీలక ప్రకటన చేశారు. శనివారం ఆమె జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు.సదరం సర్టిఫికెట్‌కు బదులుగా యూ.డి.ఐ.డి: పంచాయతీరాజ్ కార్యదర్శి దివ్య మాట్లాడుతూ, మార్చి 1 నుంచి సదరం సర్టిఫికెట్ విధానాన్ని రద్దు చేసి, యూ.డి.ఐ.డి కార్డులను జారీ చేయనున్నట్లు తెలిపారు. దివ్యాంగుల కోసం ప్రభుత్వం తీసుకున్న ఈ కొత్త విధానం వల్ల వారి వివరాలు ఒకే డేటాబేస్‌లో నిల్వ ఉంటాయని, దేశవ్యాప్తంగా ఎక్కడైనా ఈ కార్డు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.మీ సేవ ద్వారా దరఖాస్తు: దివ్యాంగులు మీ సేవ కేంద్రాల ద్వారా యూ.డి.ఐ.డి కార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చు. సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి (జి.ఆర్.డి.ఓ) ద్వారా యూ.డి.ఐ.డి నంబర్ జనరేట్ చేయనున్నారు. ఈ కార్డులు స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా ఇంటి చిరునామాకు పంపబడతాయి.దివ్యాంగుల డేటా నమోదు అవసరం :దివ్యాంగుల వైకల్య శాతం, వారి ఆరోగ్య స్థితిని యూ.డి.ఐ.డి పోర్టల్‌లో నమోదు చేయాల్సి ఉంటుందని పంచాయతీరాజ్ కార్యదర్శి దివ్య స్పష్టం చేశారు. దృష్టి లోపం, కుష్టు వ్యాధి, వినికిడి లోపం, అంగవైకల్యం, మానసిక వైకల్యం ఉన్నవారికి వైద్య ధృవీకరణ అనంతరం యూ.డి.ఐ.డి కార్డులు జారీ చేయాలని సూచించారు.ఇతర రాష్ట్రాల్లో కూడా ఉపయోగం: యూ.డి.ఐ.డి కార్డుతో దివ్యాంగులు ఇతర రాష్ట్రాల్లో కూడా పథకాల సౌకర్యాలను పొందగలరని, అయితే సదరం సర్టిఫికెట్ ద్వారా కేవలం మన రాష్ట్రంలోనే పెన్షన్ వంటి ప్రయోజనాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. మార్చి 1 నుండి అన్ని ప్రభుత్వ సేవలు యూ.డి.ఐ.డి ఆధారంగా అందించబడతాయని, దివ్యాంగులకు ఏకీకృత గుర్తింపు లభిస్తుందని వివరించారు.సౌర విద్యుత్ ప్లాంట్లకు ప్రణాళిక:ప్రధానమంత్రి కుసుం పథకం కింద సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుపై జిల్లాల వారీగా సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ కార్యదర్శి దివ్య సూచించారు. రైతులు, మహిళా సంఘాల సహకారంతో చిన్న-చిన్న సౌర ప్లాంట్లను వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధుల ద్వారా ఏర్పాటు చేయాలని కలెక్టర్లకు సూచనలు ఇచ్చారు.అవసరమైన వసతుల ఏర్పాటుపై దృష్టి:ఆసుపత్రుల్లో యూ.డి.ఐ.డి నిర్ధారణ కోసం వైద్యుల నియామకం, పరికరాల ఏర్పాటు, అలాగే శిబిరాల సమయంలో దివ్యాంగులకు తగిన వసతులు కల్పించాలన్న దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మధుసూదన రాజు, మహిళా సంక్షేమ అధికారి ధనమ్మ, వైద్య అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ జగదీశ్వర్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థికి విజయోస్తు లేఖ

- లక్ష్యం లేని ప్రయాణం చుక్కాని లేని నావ లాంటిది
- పది ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 1** బడుల బలోపేతానికి చర్యలు తీసు కుంటున్నారనీ,సౌకర్యాలపై దృష్టి సారిస్తు విద్యార్థుల గైర్హాజరును తగ్గిస్తున్నారన్నారు ఉపాధ్యాయులహాజరును పెంచుతున్నారని పిల్లలకు పోషకాహారం లభించేలా చూస్తు నాణ్యమైన చదువులు అందేలా కృషి చేస్తున్నారన్నారు.మాలాగే మీరు ఉన్నత స్థానాలకు చేరాలంటూ ప్రోత్సహిస్తున్నారని పదవ తరగతి విద్యార్థుల ఉత్తమ ఫలితాల కోసం అహర్నిశలు శ్రమిస్తు పదిఫలితాల్లో వారు ఉన్నతంగా రాణించాలనే లక్ష్యంతో విజయోస్తులి అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.ఇందులో భాగంగానే ఎక్కడా కూడా ఎన్నడూ లేని విధంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే దిశగా పదిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా పంచ సూత్రాలతో విజయోస్తు లేఖను స్వయంగా లిఖించి, విద్యార్థులకు కలెక్టర్ అందజేశారు.శనివారం, జిల్లా కేంద్రంలోని ధర్మకంచలో గల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి, పదవ తరగతి చదువుతున్న విద్యార్థులతో జిల్లా కలెక్టర్ ముఖాముఖి అయ్యారు. ఈసందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. మంచిగా తింటున్నారా? ఎన్ని గంటలు నిద్రపోతున్నారు? ఎలా చదువుతున్నారు? వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.అలాగే విద్యార్థులు రాసిన గ్రాండ్ టెస్ట మార్కుల గురించి ఆరా తీశారు. పది వార్షిక పరీక్షలకు మరో 20 రోజులసమయం మాత్రమే ఉందని చాలా జాగ్రత్తగా ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి క్షణం ఎంతో కీలకమని, సమయానికి విలువనివ్వాలన్నారు, ప్రత్యేక తరగతుల్లో వెనుకంజలో ఉన్న సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాలని, గణితాన్ని ఎక్కువగా సాధన చేయాలని, విజయోస్తు అభ్యాస దీపికను పూర్తిచేయాలన్నారు., ప్రతి సబ్జెక్టుపై పట్టు సాధించాలని, వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని, నిరంతరం ఇష్టంతో కష్టపడి బాగా చదవాలన్నారు, సమయానూ గుణంగా ఆహారాన్ని తీసుకుంటూ ఆరోగ్యంగా ఉండాలని, ఎటువంటి ప్రతికూల ఆలోచనలు లేకుండా హాయిగా నిద్రించాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం పది పరీక్షల సన్నద్ధతకు విద్యార్థుల భవిష్యత్తు తొలి గెలుపుపై విజయం చేకూరేలా కలెక్టర్ స్వయంగా లిఖించిన పంచ సూత్రాల లేఖ:1. ప్రణాళికాబద్ధంగా చదవాలి2. ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి3. గత ప్రశ్న పత్రాలను సాధన చేయాలి4. మానసిక ఒత్తిడిని అధిగమించాలి 5. మంచి ప్రతిభా నైపుణ్యాలను అలవర్చు కోవాలి అంటూ విజయోస్తు లేఖను విద్యార్థులకు అందించారు. లక్ష్యం లేని ప్రయాణం చుక్కాని లేని నావ లాంటిదని, సరైన లక్ష్యాన్ని ఎంచుకొని ఆలక్ష్య సాధనకు ఎంతగానో శ్రమించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఈఓ రమేష్, జీసీడీఓ గౌసియా బేగం, ఏఎంఓ శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపాల్ టి. శ్రీనివాసులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# రంగస్వామిని పరామర్శించిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



**శ్రీరంగాపూర్- నవభూమి మార్చి 01** మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీ కి చెందిన కేశపాగ బొజ్జన్న పెద్ద కుమారుడు రంగస్వామి అనారోగ్యంతో నీమ్స్ హాస్పిటల్ లో చేరి సర్జరీ చేయించుకోగా శుక్రవారం రోజు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నా రెడ్డి వారిని పరామర్శించి డాక్టర్ లతో మాట్లాడి త్వరగా కోలుకునే విదంగా సరైన చికిత్స అందించాలని సూచించారు. ఈ సందర్బంగా చిన్నారెడ్డి వెంట వనపర్తి డిసిసి అధ్యక్షులు, శ్రీరంగాపూర్ మాజీ జడ్పిటిసి యం.రాజేంద్రప్రసాద్ యాదవ్ గారు, శ్రీరంగాపురం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి.రాములు యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బహుజన రమేష్ మరియు రంగస్వామి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు వనపర్తికి రానున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

### లక్షలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేద్దాం- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాములు యాదవ్



**శ్రీరంగాపూర్- నవభూమి మార్చ్ 01** ఆదివారం నాడు వనపర్తి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడానికి విచేయుచున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారికి స్వాగతం పలుకుతూ అన్ని స్థాయి నాయకులు కార్యకర్తలు సమన్వయంతో భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు రాములు యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలలో ముఖ్యమంత్రి తో పాటు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ,మంత్రులు జూపల్లి కృష్ణారావు,(అనసూయ) సీతక్క,రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ఎంపీ మల్లు రవి,స్థానిక శాసనసభ్యులు తుడి మేఘరెడ్డీ, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి,మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుళ్ళ కొత్వాల్, జగదీశ్వర్ రావు, మరియు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొంటారు. శ్రీరంగాపూర్ మండల స్థాయి నాయకులు కార్యకర్తలు, గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు, అందరు సమన్వయం చేసుకుంటూ భారీ సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వం ఏర్పాటు చేసే వాహనాలలో మహిళలను భారీ సంఖ్యలో వచ్చేవిధంగా అందరు సహకరించాలని కోరారు.

# టన్నెల్ వద్ద టెన్షన్ టెన్షన్.. కీలక దశకు రెస్క్యూ ఆపరేషన్

**నాగర్‌కర్నూల్, - నవభూమి:** శ్రీశైలం ఎడమగట్టు కాలువ సొరంగం ప్రమాదంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. గత వారం రోజులుగా టన్నెల్‌లో చిక్కుకున్న 8 మందిని బయటకు తీసుకువచ్చేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు సహాయక సిబ్బంది. ఆక్వా ఐ సోనార్ టెక్నాలజీ, గ్రౌండ్ పెనిట్రేటింగ్ రాడార్ (జీపీఆర్)తో టన్నెల్‌లో చిక్కుకున్న వారి ఆచూకీని కనుగొనేందుకు అధికారులు యత్నిస్తున్నారు. గత వారం రోజులుగా టన్నెల్‌లో ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్లేందుకు సహాయక బృందాలు శ్రమించాయి. చివరకు 13.85 కిలోమీటర్ల పొడవున్న సొరంగంలో నిన్నటి (శుక్రవారం)కి 13.61 కిలోమీటర్లను దాటాయి సహాయక బృందాలు.

## ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరులకు

# పూలమాల వేసి నివాళులు

◆ పెబ్బేరు మండల ఎంఆర్పీఎస్ కమిటీ



**పబ్బేరు మార్చి 01 (నవభూమి):** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పీఎస్ ) ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన మాదిగ జాతి కోసం నిరంతరం శ్రమించి పోరాడి అమరులైనటువంటి మా మాదిగ జాతి అమరులకు పెబ్బేరు మండల ఎమ్మార్పీఎస్ కమిటీ ఆధ్వర్యంలో పెబ్బేబేరు పట్టణ కేంద్రంలోని సుభాష్ చౌరస్తాలో మాదిగ జాతి అమరవీరులల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎద్దుల వెంకటేష్ మాట్లాడుతూ మాదిగ జాతి కోసం పోరాటం చేసి అమరులైన వాళ్ళ శ్రమ వృధా కానివం వారి ప్రాణ త్యాగం చేసి మాకు ఈ రోజ ఇంతటి విజయనందించిన రుణపడి ఉంటాం, అదేవిధంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి స్థాపించిన మందకృష్ణ మాదిగ అన్నకు ఎల్లవేళలా మేము అండగా ఉంటాం వారు సాధించినటువంటి ఎస్సీ వర్గీకరణ మాదిగల జాతికి ఘనకీర్తిని తెచ్చిందని అన్నారు, అదేవిధంగా గంధం శివకుమార్ మాట్లాడుతూ ఈరోజు వర్గీకరణ మద్దతు తెలిపిన తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను, మాదిగ ఎస్సీ వర్గీకరణ పోరాటంలో ఎందరో బలిదానాలు మరెందరో కష్టాపాలితం పోరాటం వృధా కాలేదు మన ఫలాలు మనకు దక్కుతున్నందుకు మన పోరాటానికి సహకరించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామని గుడిసె వేణు అన్నారు, ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఎద్దుల వెంకటేష్, పెబ్బేరు మండల ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు గంధం శివకుమార్, మండల ప్రధాన కార్యదర్శి గుడిసె వేణు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మన్యం, సి.భాస్కర్ మండల కమిటీ నాయకులు పాల్గొన్నారు

## సైన్స్ ఫెయిర్‌తో విద్యార్థుల్లో సృజనాత్మకత నైపుణ్యం పెంపొంది,

# కొత్త ఆవిష్కరణలు జరుగుతాయి

◆ విద్యార్థులలో మానసిక వికాసానికి సైన్స్ ఫెయిర్‌లాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదం చేస్తాయి

◆ టాస్క్- సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి







**ఆమనగల్,మార్చ్01,నవభూమిన్యూస్ కల్వకుర్తిప్రతినిధి:-** అమనగల్ పట్టణ కేంద్రంలోని అరబిందో హై స్కూల్‌లో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనఐక్యత ఫౌండేషన్ చైర్మన్%డ% టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.విద్యార్థులు సొంతంగా తయారు చేసిన పలు సృజనాత్మక ప్రాజెక్టు వర్క్స్ ను పరిశీలించి,వాటి పనితీరు ఉపయోగాలను అడిగి తెలుసుకున్నారు,విద్యార్థులు సొంతంగా తయారు చేసిన ప్రాజెక్ట్స్ తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని,ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థుల్లో సృజనాత్మకత నైపుణ్యం పెంపొందించడంతో కొత్త కొత్త ఆవిష్కరణలు జరుతుతాయని, పిల్లల్లో మనో వికాసానికి ఎంతగానో దోహదం చేస్తాయని,ఇంత మంచి కార్యక్రమానికి తనను ఆహ్వానించినందుకు,అలాగే ఇలాంటి మరెన్నో కార్యక్రమాలతో విద్యార్థుల్ని ప్రోత్సహిస్తున్న అరబిందో స్కూల్ యాజమాన్యానికి ఈ సంధర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోసాయిరాం మెడికల్ పాపిశెట్టి రాము,పాఠశాల కరెస్పాండంట్ సుధీర్ రెడ్డి, ట్రస్మా సభ్యులు అల్లాజీ, శ్రీరామ్, శివలింగం, మహమ్మద్, నిరంజన్, సుదర్శన్, శ్రీను, వెంకటేష్, సంజయ్, మరియు పాఠశాల బృందము భాస్కర్, నరేష్, నజీర్,హైమావతి,రాధా, సునీత,సౌజన్య, సౌమ్య, స్వప్న మొదలగు అధ్యాపకులతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం.. ఎనిమిది మంది మృతి

**దోమలపెంట, - నవభూమి:** ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై కీలక అప్డేట్ వచ్చేసింది. సొరంగం ప్రమాదంలో చిక్కుకుపోయిన ఎనిమిది మంది మృతి చెందినట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. ఈరోజు ఉదయం టన్నెల్ ప్రమాదస్థల ప్రాంతానికి మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి , జూపల్లి కృష్ణారావు , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి చేరుకుని అక్కడి సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. టన్నెల్‌లో సహాయక చర్యల్లో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించలేదని తెలిపారు.రేపు (ఆదివారం) రాత్రి వరకు నలుగురి ఆచూకీ దొరుకుతుందన్నారు. మిగిలిన వారి ఆచూకీకి మరింత సమయం పడుతుందని తెలిపారు. టన్నెల్ బోరు మిషన్ కట్ చేసి ఆపరేషన్ చేస్తున్నారని చెప్పారు. టన్నెల్ సహాయక చర్యలపై ప్రతిపక్షాలు ఘటనపై ఇష్టానుసారంగ మాట్లాడుతున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు.అత్యంత విచారకరం: ఎమ్మెల్యే వంశీకృష్ణ టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న ఎనిమిది మంది చనిపోవడం అత్యంత విచారకరమని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. రాడార్ ద్వారా నలుగురి మృతదేహాలు ఒకచోట.. మరో ఇద్దరివి మరోచోట.. మరో ఇద్దరివి మరోచోట గుర్తించారని తెలిపారు. అక్కడ తవ్వకాలు జరుగుతున్నాయని.. రేపు మధ్యాహ్నానికల్లా మృతదేహాలు బయటపడే అవకాశం ఉందని ఎమ్మెల్యే వంశీ కృష్ణ పేర్కొన్నారు.